**పల్లెలలో డాక్టర్లు అందులో ముఖ్యంగా లేడీ డాక్టర్లు ఎందుకు వుండలేకపోతున్నారు? ఇందుకు బాధ్యులు ఎవరు?**

# ఊపిరి తీసేసింది

డాక్టర్ పెళ్ళకూరు జయప్రద

"మెటర్నిటి హాస్పిటల్" కారిడార్ గుండా "స్ట్రెచర్" గర గర శబ్దం చేసుకుంటూ రూమ్ వైపెళుతోంది. దాని వెనగ్గా చిన్నా పెద్దా ఓ డజను మంది ఆతృతతో శోకాలతో. ప్రార్థనలతో, పరుగులాంటి నడకతో వస్తున్నారు. ఇంత మంది దూరి వచ్చేస్తున్నందుకు వాచ్‌మన్ కోప్పడుతూ వాళ్ళను వెంబడిస్తున్నాడు. అయిన వాళ్ళు ప్రాధేయ పడుతున్నారు. కాని వాళ్ళు రూల్సు మాట్లాడుతున్నారు. స్ట్రెచర్ మీద మనిషి కళ్ళు తేలేస్తోంది. స్ట్రెచర్ ప్రక్కన ఆమె తేల కళ్ళలో కళ్ళు పెట్టి శవంలా నడుస్తున్న టీచర్ రంగనాథం, ఎదురు వస్తున్న డాక్టర్ లలితకు నమస్కారం చేశాడు. ఆ నమస్కారంలో తన కోరికలన్నీ ఏకమై భార్య ప్రాణదానం కొరకు యాచన మాత్రమే మిగిలింది. డాక్టర్ లలిత నమస్కారాన్ని అందుకోలేదు. పేషెంట్ దగ్గరకు గబగబా నడిచి పల్స్‌మీద వేలుపెట్టి కనుబొమలు ముడిచింది.

"కమాన్ క్విక్" తొందరగా పట్టండి. స్టాఫ్! సెలైన్ సెట్ రెడీ చేయండి! బ్లడ్ ఫర్ గ్రూపింగ్ యండ్ క్రాస్‌మ్యాచింగ్ తీసి, సెలైన్ స్టార్ట్ చేయండి. బ్లడ్ బ్యాంకుకు శ్యాంపిల్స్ పంపాలి. ఊ! బి క్విక్."

ఆమె చేసే హడావిడికి అర్థం అతనికి భార్యని తన వూరులో రక్తపు మడుగులో చూడగానే అర్థమయింది.

లేబ్‌లోకెళ్ళి ఓ అరగంట తరువాత తిరిగొచ్చిన డాక్టర్ లలిత కుర్చీలో కూర్చొని "కేస్ షీట్" వ్రాయటానికి ఉపక్రమిస్తూ అడిగింది.

"అసలేం జరిగింది?" రామనాథం చెప్పే స్థితిలోలేడు, దూరపు బంధువు ఎవరో ముందుకు వచ్చింది.

"ఈ రోజు ఉదయం ఉన్నట్టుండి కుళాయి త్రిప్పినట్లు రక్తం పోయిందమ్మా. మొన్ననే తొమ్మిదవ నెల వచ్చింది."

"ప్రొద్దుననగా రక్తంపోతే ఇప్పటి వరకూ ఏమి చేస్తున్నారమ్మా" విసుక్కుంది లలిత. ఆ విసుగు వెనుక పేషంట్ దౌర్భాగ్యానికి చింత, అలా అజాగ్రత్త చేసిన బంధుజనం మూర్ఖత్వానికి జాలి వున్నాయి.

మరో వ్యక్తి మొదలెట్టాడు. "లేదమ్మగారూ అటు రకతం పోవటం చూసిన నేను పెసిడెంటుగారింటికి లగెత్తాను. ఆ బాబు కొక్కడికే కారుండేది.వాళ్ళ అమ్మాయి ఈ రోజు సెలవల కింటి కొత్తాందంట. ఆమెగారికి కారు పంపాలంటూ ఈలు కాదన్నాడు. గబగబా ఎడ్లబండి కట్టించి రోడ్డు జంక్షన్ కాడి కొచ్చాము. పెతి బస్సులోనూ కాలెట్టికొని బతిమలాడాను. చిన్నమెత్తు జాగా లేదు. వాళ్ళు మటుకేమి సెపతారు? నరే పోతూంటే బస్సు వస్తదని దాంట్లోనే తీసుకొచ్చాము. బస్సు మాత్రం దొరకలేదు. ఎట్టో ఇందాక ప్రాణాలతో అట్టు కొచ్చాము. మా అయ్యోరికి మీరే దేవుళ్ళు రచ్చించాలి డాటరమ్మా!" బహుశా ఆయన పక్కింటాయన అయ్యుంటాడు! సహాయం చేయాలనే కోరికతోపాటు తన సహాయాన్ని గుర్తించాలనే తహతహ సమపాళ్ళలో వున్నట్టుంది.

"సకాలంలో ఆమెకు వైద్య సహాయం దొరికుంటే పరిస్థితి యింత విషమించేది కాదు" రామనాథంగారిని చూస్తూ అంది డాక్టర్ లలిత. అతను మాట్లాడలేదు. జోడించిన చేతులు విడదీయలేదు. అయినా అతని కళ్ళలో అర్థింపు ఆమెకు బోధపడినట్లుంది.

"అధైర్య పడకండి. మేము చేయాల్సిందంతా చేస్తాము. ఆ పైన భగవంతుడున్నాడు."

"మీ చేతుల్లో పెట్టాము" నోరు పెగల్చుకున్నాడు రామనాథం.

మీ వూర్లో పి. హెచ్. సి. వుందికదా, అక్కడ చూపకపోయారా?"

"హాస్పటల్ వుందండి, లేడీ డాక్టరు లాంగ్ లీవ్‌లో వున్నారు. ఇంకో డాక్టరు గారు ఈరోజు,రేపు లీవు పెట్టి వాళ్ళ వూరెళ్ళారు."

నిర్లిప్తంగా చెపుతున్న అతని నుండి చూపులు విడదీసుకుంటూ ప్రక్కన వున్న డాక్టరుతో అంటోంది డాక్టర్ లలిత.


"ఇదో ఫ్యాషన్ అయిపోయింది. మనం డాక్టర్లమన్న బాధ్యత, కర్తవ్యం ఎవ్వరిలో లేకుండాపోతోంది. ఎంతసేపటికి టౌన్‌లో పనుక్కు చేయాలనే కాని పల్లెటూర్లలో కావలసిన వైద్య సహాయాన్ని గురించి మర్చిపోతున్నారు. పల్లెటూరులో పోస్టు చేయగానే లీవులు పెట్టేయడం' అంతే పేరుకు హాస్పెటల్ వుంటుంది. డాక్టర్లు కనిపించరు."

ప్రక్కన వున్న డాక్టరు సన్నగా నవ్వింది. "నిన్ను పల్లెలకేస్తే వెడతావా?"

"తప్పకుండా ఎక్కడికేస్తే అక్కడి కెళతాను. ఇలాంటి వాళ్ళను హత్య చేస్తున్నది మన డాక్టర్లే" ఆవేశంగా చెపుతున్న డాక్టర్ లలిత మాటలకు రామనాథం ఉలిక్కిపడ్డాడు.

అందుకెవరు బాధ్యులు? పల్లెల్లో డాక్టర్లు వర్కు చేయటానికి ఇష్టపడక పోవటానికి కారణ మెవరు?

పశ్చాత్తాపంతో రామనాథం కళ్ళు నిండి పోయినాయి. ఆ పశ్చాత్తాపం తాలూకు గతంలోకి మెల్లిగా జారుకున్నాడు.




* * *

"నాకే ఎదురు జవాబు చెపుతుందా. నే కోరిన స్త్రీ నా కోరిక తీర్చకుండా తప్పించుకోవడమా? డాక్టరని ఎంత గర్వం!"

డాక్టరమ్మ అని ఆమె తన శీలాన్ని కాపాడుకోలేదు, కేవలం ఒక స్త్రీగా తన శీలాన్ని రక్షించుకోవాలనుకుంది. అది ఆ వూరి ప్రెసిడెంట్ దృష్టిలో దోషమై పోయింది.

మరో రోజు కూతురి అస్వస్థత మీద పెట్టి తన కోర్కె తీర్చుకోవాలనుకున్న ప్రెసిడెంట్ ఆమెకు కబురు పెట్టినా తన యింటికి రాలేదని కోపం రాలేదు, కానీ అదే రోజు మునసబు భార్యను చూడ్డానికి వెళ్ళినందుకు వెఱ్ఱి ఆవేశం వచ్చింది ప్రెసిడెంటుగారికి. ఆమెమీద కథలల్లారు. ఆయన చేతిలో ఉన్న బలగానికి బుద్ధిలేదు. ఆయన తల ఎటు తిప్పమంటే అటు తిప్పుతారు.

కాస్తో కూస్తో మేధ కలిగిన తను మటుకు ఏం చేగాదు? తన జీతం నెల నెల క్రమంగా అందాలంటే ప్రెసిడెంటు మాట వినాలి. మాట వినకపోతే వెనక ఆస్తులు లేని తను ఆరుగురి పొట్టలు ము సే




సత్యం తెలిసిన తనుకూడా ఆయన అన మన్నది అనమన్నట్టే అన్నాడు.

ఓ శుభ ముహూర్తాన ఆ వూరి బళ్ళో చదువుతున్న బీద విద్యార్థి తల్లికి ప్రాణం మీదికి ముంచుకొచ్చింది. రెండు రోజులు ఇంట్లో కడుపులో బిడ్డను బైటవేసే ప్రయత్నంలో గడిపి గర్భసంచి ఇక తట్టుకునే శక్తిలేక చిరిగి వూరుకుంటే నాడి అందని స్థితిలో ఆ వూరి ఆసుపత్రికి తీసుకెళ్ళారు, ఆ సంగతి తెలిసిన ప్రెసిడెంటుగారు ఆ పదవ కాశాన్ని వదులుకోదల్చుకోలేదు. రామనాథాన్ని పిలిపించి.

"నీ స్టూడెంటు తల్లి చావు బతుకుల్లో ఆసుపత్రిలో పడివుంటే నువ్వు ఇంట్లో కూర్చుంటావా! నీకేమైనా మానవత్వముందా!" అని తెల్లబోయి చూస్తున్న టీచరుని అదే స్థితిలో వున్న పల్లె ప్రజలనుండి ప్రక్కకులాగి అరగంట పాఠాలు చెప్పాడు అన్నిటికి తలవూపి "హాస్పిటల్"దిక్కుగా నడిచాడు ఆనాడు తను. ఒకసారి పేషంటువైపు చూడగానే అది చావుకు దగ్గరలో వుందని అర్థమైంది. వెంటనే ప్రెసిడెంట్ ఆజ్ఞ ప్రకారం ఆమె భర్తను తన విద్యార్థిని వెంటేసుకొని నాలుగు వీధుల కూడలిలో నిల్చున్నారు.

"వరే డాక్టరమ్మకివ్వాల్సిన యాభై రూపాయలు నీ చేతిలో లేవు. అలా అని నీ చేతుల్తో నీ భార్య ప్రాణం పోగొట్టుకుంటావా? ఇట్లాటప్పుడు అడుక్కోవటానికి సిగ్గుపడకూడదు, నలుగుర్ని నాలుగు డబ్బులడుగు."

ఈ కొత్త విషయం విన్నవాడు మొదట ఆశ్చర్యపోయాడు-ఆ తర్వాత వచ్చేపోయే జనాన్నంతా ప్రాధేయపడ్డాడు.

"సామీ! నా భార్యకు కాన్పు కష్టమైనాది. డాటరమ్మకు యాభై రూపాయలు ముదుపు చెల్లించుకోందే ఆపరేషన్ చేయనంది. ఆపరేషన్ చేయకపోతే నా ఇంటిది బతకదయ్యా. రచ్చించండి బాబయ్యా."

జాలిపడ్డ వారంతా తలాకొంతయిచ్చారు. ఒంటిమీద చొక్కాలేని రంగడి మాటలు 'కోటి విద్యలు కూటి కొరకు'గా తీసుకున్న వాళ్ళు అనుమానంగా తనవైపు చూశారు.

"నిజమే సార్ కాలం మరీ చెడిపోతోంది. ప్రాణాలు పోయాల్సిన డాక్టర్లే డబ్బు కొరకు ప్రాణాలు తీయడానికి సిద్ధపడుతున్నారు."

"వీడు నా స్టూడెంట్ సార్. వాడిగోడు వినలేక సహాయం చేయాలంటే బతకలేని బడిపంతులిని నా సంగతి తెలుసుగా. అందుకే వాడికి సహాయంగా ఇక్కడ నిల్చున్నాను."

సహాయం చేసిన కొందరు ఆ సహాయం బూడిదలో పోసిన పన్నీరు కాకూడదనే ఉద్దేశంతో ఆసుపత్రికి బయలుదేరారు. లేడి డాక్టరు దగ్గర డబ్బు సంగతి బయట పెట్టకుండా మర్యాదగానే అడిగారు.

"పేషంటుని తీసుకొచ్చి అరగంటయింది. ఇంట్లో మంత్రసాని రెండు రోజులు హోరాహోరీ పోరాడి ఇక మామూలుగా కాన్పు కాదని మీ హాస్పెటల్‌కు పంపించింది. మీరు ఆపరేషన్ చేసేయండి డాక్టర్."

మామూలుగా కాన్పు కాలేదు కనుక ఆపరేషన్ చేసి బిడ్డను తియ్యాలనే విషయం మాత్రమే వాళ్ళకు తెలిసింది. గర్భసంచి పగిలిపోయి నాడి అందని స్థితిలో ఆపరేషన్ మొదలెడితే కత్తి రాల్చే మొదటి రక్తపు బొట్టుతో ఆ పేషంటు పరలోకానికి సన్నాహమౌతుందనే విషయం వారికి తెలియదు.

ఇప్పుడామె పరిస్థితి బాగలేదు. సెలైన్ పెట్టాము. రక్తం కొరకు ప్రయత్నిస్తున్నాము. ఏ కొద్దిగా పరిస్థితి మెరుగైనా ఆపరేషన్ మొదలెడతాము."

ఆమె చెప్పేది వాళ్ళు వినిపించుకోదల్చుకోలేదు. ఆమె చెప్పే ప్రతి మాట

రు. 5000_00 విలువగల బహుమతులు గెలవండి: ఎంట్రీ ఫీజు లేదు.

సహాయమునకు 38 మొదటి బహుమతి వాచీలు, కమెరాలు, టేపు రికార్డర్, రికార్డు మొత్తముగల నమూనా ప్లేయర్స్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్‌లలో ఏదైనా ఒకటి.

| | | | |
|---|---|---|---|
| 2 | 17 | 14 | 5 |
| 12 | 7 | 8 | 11 |
| 9 | 10 | 13 | 6 |
| 15 | 4 | 3 | 16 |

కన్సొలేషన్ బహుమతి : అమెరికన్ డిజైన్ చీరలు తగ్గింపు ధర రు. 70/-లపై ఇతర వాటితో వేరుగా వున్న ప్రత్యేక సొల్యూషన్‌కు మొదటి బహుమతి అదేవిధంగా ఉన్న సొల్యూషను కన్సొలేషన్ బహుమతి ఇవ్వబడును. ఇది ఒక సేల్సు ప్రమోషన్ పథకం. ప్రమోటర్ల తీర్మానము బాయమైనది మరియు చట్టబద్ధమైనది.

క్లోజింగ్ తేదీ : 12-5-1977

తెల్ల కాగితముపై పదహారు ఖాళీ గడులను నమూనాలో వున్న విధంగా తయారుచేసి 10 (పది) నుంచి 25 (ఇరవై అయిదు) వరకుగల అంకెలను ఒకేసారి ఉపయోగించి నిలువుగా, అడ్డముగా, అయి మూలంగా ఎటు కూడినా మొత్తం 70 (డెబ్భై) వచ్చునట్లు అమర్చాలి. ఫలితాలు ప్రకటించిన వెంటనే బహుమతి గెలిచినవారు ఆయా బహుమతులకు పోస్టేజి, ప్యాకింగ్ ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. బహుమతులు గెలుపొందినట్లు పంపు ఉత్తరంలో తెలియపర్చబడిన పద్ధతికి లోబడి బహుమతులు పంచబడును. ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. మొట్టమొదటిగా మాకు చేరిన ఎంట్రీకి రు. 101/-లు నగదు స్పెషల్ బహుమతిగా ఇవ్వబడును.

LUCKY TEXTILES (WAJ) P. B. No. 4547, Delhi-110016.

వెనక అర్థాలు ఆరాలు తీశారు. డబ్బు చేతిలో పడిన మరుక్షణం ఆమె ఆపరేషన్ చేస్తుందని ఆ కామెర్ల మెదళ్ళకు అర్థమై పోయింది. ఆమెను వాళ్ళు గొడవపెట్ట దల్చుకోలేదు.

ఆ డబ్బు తొందరగా పారేసి ఆపరేషన్ చేయించి తల్లి బిడ్డను రక్షించాలనేదే వాళ్ళ ఆశయంకూడా. కానీ ఆ డాక్టరు దురదృష్టం ఆమె ఆ డబ్బును నిరాకరించే అవకాశం రాకముందే ఆ పేషంటు చనిపోయింది. ప్రజలు రెచ్చిపోయారు. కనీసపు మర్యాద నతిక్రమించి మాటలు రాళ్ళలా రువ్వారు. న్యూస్ పేపరు కెక్కించారు. కొందరు సోమరిపోతులు కథలల్లి పొద్దు పుచ్చుకున్నారు. ప్రెసిడెంటుగారు




మాత్రం ఆమె దగ్గర కొచ్చి "అయ్యో పాపం!" అన్నారు. "నాసహాయం అడక్కపోయావా?" అన్నారు. ప్రజలు మూర్ఖులు అన్నారు. ఆ మూర్ఖ ప్రజలని పాలించే ప్రెసిడెంటుగారిని అర్థంచేసుకున్న డాక్టరమ్మ "లాంగ్ లీవ్" పెట్టి వెళ్ళిపోయింది.

* * *

"నన్ను పోనివ్వండి. ఒక్కచెంబు నీళ్ళడిగితే ఇవ్వరేం, మీరు మనుషులా అయ్యో ఎవరది? నా కాళ్ళు నొక్కేస్తున్నారు, బాబోయ్. చక్కవొడి అంటిపెట్టుంది. ఒక్క బిక్కెట్టు పట్టుకోనీండమ్మా చంటోడికి కళ్ళల్లో పడ్తోంది. కళ్లు మూసుకో నాయనా! ఎ వ ర ది? నన్ను సూదుల్తో గుచ్చేస్తున్నారు. తల ఎండిపోతోంది. ఒక్కటే చెంబు. చెంబు. చెంబు.

లేబర్ రూమ్‌లో నుంచి అరుపులు, కోపం, విసుగు, ఏడుపు మిళితమైన జాగ్రదావస్థలోని అరుపులు, మార్ఫియా మత్తును అధిగమించిన కేకలు, రక్త ప్రసారం సరిగా అందని మెదడు చేసే అస్తవ్యస్తవు ఆక్రందనలు.

"ఒరేయ్! ఎవ్రరామీరు దయ్యాలా! గాడిద కొడుకులు నన్ను చంపేస్తున్నారు బాబోయ్! నా మొగుడేడీ? వాడే. వాడే. నన్ను చంపేది" అందాల్సిన ఆహారం అందక, వివేకమూ సంస్కారము కోల్పోయిన నరాలు సలిపే ఆదిమ ప్రవృత్తి.

"ఉట్టిమీద ఊరగాయుంది. ఒక్క ముక్క పెట్టమ్మా తల్లీ. అన్నంతిని నాలుగు రోజు లయింది. నిన్ను కొట్టను గాని నాన్నకు తెలీకుండా ఒక్క ముక్కతెచ్చి పెట్టు బుజ్జమ్మా...."

ఎక్కడో మూల దాగున్న మనసులోని కోరిక బలహీనమైన నరాల ద్వారా బయటకు పొంగుతోంది.

లేబర్ రూమ్ బయట బిక్కు బిక్కుమని నిలబడ్డ పదిహేనేళ్ళ బుజ్జమ్మ బావురుమంది.

భార్య అరుపులకు, కూతురి రోదనకు చైతన్యం తెచ్చుకున్న రామనాథం గబగబా డాక్టర్‌కేసి నడిచి ఏదో అడగబోయి ఆగి, "ఒకసారి నన్ను చూడ నిస్తారా?" అని బేలగా అడిగాడు.

మూర్తీభవించిన దైన్యరాశిలా వున్న రామనాథాన్ని క్షణంచూసి తలూపింది లలిత.

"వెళ్ళరండి చెప్పులు తీసేసి వెళ్ళరండి."


"చంటోడు నిద్రపోతున్నాడు. వాడు లేచేసరికి పాలు కాగబెట్టాల–నన్ను లేవనీండమ్మా. ఇప్పుడే వస్తాను. వదలమంటూంటే...."

ఓయమ్మో! నా కాలిమీద ఇనప్పెస్తా దొర్లించారు. అయ్యబాబోయ్ గుచ్చేస్తున్నారు. వెన్నుపూస చేస్తున్న ఆక్రందనలో మార్ఫియా మత్తులో సొమ్మసిల్లి పడిపోయింది. తలొంచుకొని నిస్సహాయుడుగా బయటకు వచ్చేశాడు రామనాథం.

ఈమె యమయాతనలకు కారణమెవరు? ఊర్లోలేని డాక్టరమ్మా! డాక్టరమ్మను తరిమేసిన ఊరా? కారివ్వని ప్రెసిడెంటా? ఎవరూ కారు. తనే తనే. తన మూర్ఖత్వమే ధనవంతుల బలానికి తలొగ్గి ప్రాణాలు పోసే డాక్టరమ్మ మీద అభాండాలు వేసి తరిమిన తన ఆకలి....

"వదిన ఎగవూపిరి పీలుస్తోంది. నాకు భయంగా వుందన్నా! ఇంకెక్కడయినా ప్రైవేటు ఆసుపత్రిలో చూపిద్దాం."

చెల్లెలిమాట రామనాథానికి అర్థంకాలేదు వెర్రి చూపులు చూస్తున్న అన్నను వదిలేసి



డాక్టరు లలిత దగ్గరకు వచ్చి ఋంచు మించు కాళ్ల పట్టుకొని,

"మీ కెంతయినా డబ్బిచ్చుకుంటాము. మీరు ప్రవేటుగా చూడండి డాక్టరమ్మా" అంది. ప్రసన్నంగా వున్న డాక్టరు లలిత ముఖంలో కనుబొమ్మ ముడి పడింది. కళ్ళు ఎర్ర పడ్డాయి. కోపంతో కాళ్ళు వెనక్కు లాక్కొని ఏదో అనబోయిన ఆమె వెంటనే సంబాళించుకుంటూ నిదానంగా అంది.

"మీరు మీ బాధలో, వ్యధలో, ఆత్ర తలో ఏదో పిచ్చిగా మాట్లాడు తున్నారు. ప్రాణాల్ని డబ్బుతో కొలవడానికి డాక్టర్లం దరు అంత మానవత్వం లేనివాళ్ళుకాదు. మీరు డబ్బివ్వ నందువల్ల మీకు జరిగిన లోపమేమి టిప్పుడు, మీరు ఏ కండిష న్లో అసలు పేషంటును తీసుకొచ్చారో మీ కర్థమౌతోందా? మేము చేయ గలిగిం దంతా చేస్తాము. ఆ తరువాత మేము దేవుళ్ళము కాదుకదా?"

"ఇట్టాంటప్పుడు డబ్బును చూసుకుంటే ఎట్టాతల్లీ తల తాకట్టు పెట్టయినా.... ...."

ఆమె మాట పూర్తి కాకుండానే విసురుగా లేచింది డాక్టరు లలిత.

"అసలు మీరు.... మీరే డాక్టర్లను చెడి పేది. వాళ్ళకెదురుగా డబ్బు పెట్టే వాళ్ళను పతనంలోకి తోసేది. మీ డబ్బుతో డాక్టర్లను, ప్రాణాలను కొనగలమని అపోహ పడకండి. ముందు బైటకెళ్ళండి మీరు." చైతన్యం తెచ్చుకొన్న రామనాథం చెల్లెల్ని యివతలకు లాక్కొచ్చాడు.

"క్షమించండి. వాళ్ళకు తెలీదు."

"పర్వాలేదు. ఆమె బ్రతికితే మాకు కలిగే ఆనందం మీ కర్థం కాదు." కృతజ్ఞతగా చేతులు జోడించి, భార్యను మార్చిన బెడ్ దగ్గర కొచ్చి ఆమె దగ్గరే కూర్చున్నాడు రామనాథం.

"అది వాళ్ళ దోషంకూడా కాదు లలితా. అలాంటి వాళ్ళు వుండబట్టే వాళ్ళు ఆ అపోహలో వున్నారు. ప్రక్క డాక్టరు మాటలు లీలగా వినిపిస్తున్నాయి రామనాథానికి.

"ఇలాంటి స్థితిలోవున్న పేషెంట్సు దగ్గరకూడా ఆశించే డాక్టర్లు వుంటే వుండొచ్చు. నే నొప్పుకుంటాను. కానీ ఆ డబ్బు అందందే మృత్యు ముఖంలోకి అడుగెట్ట బోతున్న ఇలాంటి రోగులకు సకాలంలో చేతిలోవున్న వైద్య సహాయం ఇవ్వనంత దానవత్వంలో వుంటారని నే ననుకోను."

ఆ విషయం వాళ్ళకెలా తెలుస్తుంది? వాళ్ళ ఆతృత వాళ్ళది. ఒక రోజు నా అనుభవం చెబితే నమ్మవు బహుశా. ఒక రోజు ఒ. పి.లో ఒక తల్లి తన బిడ్డను నా పక్కనున్న కుర్చీలో కూర్చోపెట్టి నా బల్ల మీద పాతిక రూపాయలుంచి మీరు స్పెషల్‌గా చూడాలని ప్రాధేయపడింది.


## వరల్డ్ సౌండ్ అంకెల పోటీ

38 మొత్తంగల నమూనా

| | | | |
|---|---|---|---|
| 10 | 17 | 6 | 5 |
| 7 | 11 | 16 | 4 |
| 12 | 8 | 3 | 15 |
| 9 | 2 | 13 | 14 |

ఎంట్రీ ఫీజు లేదు. మీరు బహుమతి తప్పక గెలుపొందగలరు. సుమారు 1000 బహుమతులు పంచబడును. మొదటి బహుమతి :(1) రాజదూత్ మోటారు సైకిలు కొత్త మోడల్. (2) బహుమతి వరల్డు సౌండ్ మార్షల్ ట్రాన్సిస్టర్ గ్యారెంటీడ్ హై మీడియం వేవ్ రు. 260/- విలువ కలది. (3) బహుమతి ఆల్ ఇండియా హెవీ డ్యూటీ ట్రాన్సిస్టర్ ధర రు. 185/-. ప్రమోటర్ల తీర్మానం ఖాయమైనది.

నమూనాలో ఉన్న విధంగా తెల్లకాగితంపై పదహారు ఖాళీ గడులను తయారుచేసి 6 నుండి 21 వరకుగల అంకెలను ఉపయోగించి నిలువుగా, అడ్డంగా మరియు అయిమూలగా ఎటుకూడినా మొత్తం 54 వచ్చునట్లు ఒక అంకెను ఒకసారి ఉపయోగించి వ్రాయాలి. గెలుపొందినవారు అయా బహుమతులకు పోస్టేజి, ప్యాకింగ్ మరియు లైసెన్సు ఫీజులు చెల్లించాలి. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయాలి. ఫలితం కొరకు 45 పైసల స్టాంపులు పంపాలి.

ఆఖరి క్లోజింగ్ తేదీ : 18-5-77 ఫలితం తేదీ : 19-5-77

LAXMI AGENCES, Seelam Pur, Delhi-153.

## మార్గో సబ్బు

కేవలం చర్మాన్ని శుభ్రపరచటమే కాదు-దానికి క్రిమి సంహారక, ఏంటీ ఫంగల్ లక్షణాలు కూడా ఉన్నాయి.

యీ మధ్యనే ప్రచురించిన ఒక ప్రఖ్యాత పరిశోధన కేంద్రం యొక్క పరీక్షల ద్వారా యీ విషయంవెల్లడయింది.

ప్రకృతి యొక్క ప్రత్యేక కానుక నీమ్ ఆయిల్ [వేపనూనె]తో తయారు చేయబడింది మార్గో సబ్బు. మార్గో సబ్బు కేవలం చర్మాన్ని శుభ్రపరిచే 'టోయ్‌లెట్' సబ్బు మాత్రం కాదు. దీనిలో ప్రకృతి సిద్ధమైన మూలికలు, ఔషధ లక్షణాలు పూర్తిగా వున్నాయి

ఈ కారణం వల్ల మార్గో సబ్బు 1920 నుండి నేటివరకు ఒకే విధంగా జనప్రియమైని.

అన్నివయస్సుల వారికి —అన్ని కాలాలకు చర్మాన్ని ఆరోగ్యంగా, సౌందర్యంగా ఉంచటానికి ఒకే ఒక సబ్బు—మార్గో




IDL/MGN/1Te

# తెల్ల మచ్చలు

మా స్వస్తికా బూటి తెల్లమచ్చ రంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. 2 నెలలకు ఒక సీసా ఉచితంగా ఇవ్వబడును.

## తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని మా 'కేశ్‌రంజన్' ఆయుర్వేదిక్ పెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలను నల్లవిగా మార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 12/-.

SHYAM AYURVED BHAVAN (S-5)
P. O. Katri Sarai (Gaya)



# ఉబ్బసానికి మూలిక

ఉబ్బసాన్ని తగ్గించే మూలిక ఒకటి. రాజస్థాన్ వాస్తవ్యులు, స్వర్గీయ శ్రీ శంభునాథ్ గారి మనుమడు శ్రీ కేశవ మోహన్ లాల్ చే (పేదవారికి) పంచి పెట్టబడుతున్నది.

ఈ మూలికను ఒక సన్యాసి శ్రీ శంభునాథ్‌కు ఇచ్చారు. 40 సంవత్సరాలకు పైగా ఆయన ఉచితంగా పంచిపెట్టారు. ఆయన నిస్వార్థ సేవకు మెచ్చి ప్రభుత్వం పించను ఇచ్చింది. ఈ సత్కార్యాన్ని తన మనుమనికి అప్పగించి ఆయన సన్యాసి ఆశ్రమము స్వీకరించెను. ఇప్పుడు ఆయన మనుమడు ఈ కార్యభారాన్ని కొనసాగిస్తున్నాడు. అయితే భాగ్యవంతులకు ఈ సత్కార్యానికి విరాళ మీయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు. అనేకమంది ఉబ్బసం రోగులు దీర్ఘకాల వ్యాధి పీడితులుకూడా ఈ మూలిక మూడు మోతాదులు సేవించి ఉపశమనం పొందారు. రోగులు ఈమూలిక కోసం ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.

**శ్రీ కేశవ మోహన్‌లాల్**

5. హరలాల్ దాస్‌లేన్,
(జోరాబగన్ పార్క్) కలకత్తా-6.


యిలాంటివి అలవాటైన నేను "అలాగే చూస్తాను ఈ ధర్మాసుపత్రిమీది. నీ డబ్బు నీవు తీసికెళ్ళు" అని డబ్బు ఇచ్చేశాను. అంతే లలిత మరో నిమిషం కూడా తన బిడ్డను ఆమె రోగాన్ని నా ఆధీనంలో ఉంచడానికి ఇష్టపడలేదు ఆమె.

"వీళ్ళు ఒక రకంగా మనల్ని ప్రలోభం లోకి నెడ్తున్నారనిపిస్తుంది." డాక్టరు సుగుణ నవ్వేసి పూరుకుంది. అంతా వింటున్న రామనాథం నిట్టూర్చాడు. రామనాథం భార్య మగతగా కళ్ళు మూసుకుంది. శ్వాస బరువుగా తీసికొంటోంది. పడిపోయిన రక్తపోటు కాస్త పుంజుకున్నట్టుంది. మెదడుకు ఆహారం లభించింది. అరుపులు ఆపేసింది. రామనాథం భార్య మూసుకున్న కనురెప్పలకేసి చూస్తున్నాడు.

ఇరవై సంవత్సరాల తన భాగస్వామి "అవును" అనడమే కానీ "కాదు"నడం తెలియని తన భార్య ఆనాడు తను చేసిన పనిని గర్హించింది. ఇది మనకు తగదు ఆ డాక్టరమ్మ శాపం పూరకేపోదు అని బ్రతిమలాడుకుంది. తను వినలేదు. కారణం తమ పాపిష్టి కడుపులు. తనకు రాబోయే జీతం రాళ్ళమీద కేవలం ఆధారపడ్డ ఆకలి తనని వివేకశూన్యుణ్ణి చేసింది.

"భగవంతుడు చాలా తెలివిగలవాడు. నా దోషానికి నా ప్రాణాన్ని కాక నా ప్రియమైన భార్య ప్రాణాన్ని కోరుకున్నాడు."

"నిన్ను నేను హత్య చేస్తున్నాను శారదమ్మా" అతని కళ్ళల్లో సన్నటి నీటిపొర.

సర్వ శూన్యాన్ని ఆక్రమించిన ప్రాణవాయువును అందుకోలేని దుర్బల పూపిరితిత్తులు పడేశ్రమ, ఆ మనిషిలో ప్రతి అణువు బ్రతుకు కొరకు చేసే పోరాటం. అతనికేదో బోధపరచినట్టయి ఉలిక్కిపడి డాక్టరు దగ్గిరకు పరుగెట్టాడు.

ఒక చేతికి మందు కలిపిన సెలైన్, ఒక చేతికి రక్తం చుక్కలుగా మారి టపటపమని రాలి ఆమె శరీరంలోకి ప్రవహిస్తూనే వున్నాయి. గొట్టాలద్వారా ప్రాణవాయువు ఆమె ఊపిరితిత్తులలోకి సరఫరా చేయబడుతూనే వుంది. రక్తస్రావం ఆపే నిమిత్తం రక్తపోటు పెంచే నిమిత్తం ఇంజెక్షన్లు శరీరంలో రంధ్రం మీద రంధ్రం ఏర్పరుస్తూనే వున్నాయి. కానీ విపరీతమైన రక్తస్రావం వలన చైతన్యాన్ని కోల్పోయిన అవసరావయవాలు తిరిగి కోల్కోలేదు. శ్వాసతీసుకోవడానికి యాతన పడుతున్న ఊపిరితిత్తులు శాశ్వత విశ్రాంతి తీసుకున్నాయి.

—"సారీ. ఆమె చనిపోయారు." రామనాథం ఉలిక్కిపడలేదు. బాధ పడలేదు. కేవలం పశ్చాత్తాప పడ్డాడు. లేడీ డాక్టరు దయగా చూచింది. "ఒక డాక్టరు మీ పూరిలో వుండుంటే ఆమె బ్రతికుండేది. ప్రభుత్వానికి అప్లికేషన్ పెట్టుకొండి."

అచేతనంగా నిల్చున్న టీచర్ విరక్తిగా నవ్వాడు.

"లేదు డాక్టర్, మా పూరు డాక్టర్లను తరిమి కొడుతుంది. అధికారం దుర్వినియోగం అవుతున్నంతకాలం, పదవులు, వ్యక్తి స్వార్థం కొరకు మాత్రమే అయినంత కాలం మా దౌర్భాగ్యం ఇలా సాగిపోవాల్సిందే. మా బ్రతుకులిలా తెల్లవారవల్సిందే. మా మూర్ఖత్వానికి అమాయకత్వానికి జరిగిన శాస్తి ఇది. డాక్టర్ మావల్లేలకిది శాపం" అని చెప్పాలనుకున్న రామనాథం నోరు మూగ వోయింది. అతని కళ్ళు ఎండిపోయాయి. చేతులు మటుకు కృతజ్ఞతా సూచకంగా అసంకల్పితంగా ముకుళించబడ్డాయి.

దయగా చూస్తున్న డాక్టరు దగ్గర సెలవు తీసుకొని తనతో ఇరవై సంవత్సరాలు కష్టసుఖాలు పంచుకున్న ధర్మపత్ని మృతదేహాన్ని దహన సంస్కారాలకు డబ్బులేక హస్పిటల్‌కు మున్సిపాలిటికి అప్పజెప్పి తిరుగుముఖం పట్టిన రామనాథాన్ని పూరడించడానికి ఆ పూరి ప్రెసిడెంటు ఎదురు రాలేదు. నిన్న రాని కూతురికి ఈ రోజు స్వాగతం చెప్పడానికి ఆయన స్టేషన్‌లో వున్నాడు. ★

# అన్వేషణ

జహంగీర్ :

ఎందుకు వంగిన నడుముల —
వృద్ధులు
ఏమిటి అన్వేషిస్తున్నారు?

నూర్‌జహాఁ :

పోయిన తమ యువ్వనమును —
దుమ్మున
పొందగ అన్వేషిస్తున్నారు!

పార్శీ మూలం :
జహంగీర్, నూర్‌జహాఁ

అనువాదం : డాక్టర్ దాశరథి